www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 131 | హైదరాబాద్ | బుధవారం | 30-07-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**సిద్దిపేట పవర్ హైదరాబాద్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉందని వివరించారు. పలువురు నేతలు జూబ్లీహిల్స్ నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇస్తే వారే పోటీ చేస్తారని తెలిపారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థిపై సర్వే జరుగుతోందని వెల్లడించారు. అభ్యర్థులు ఎవరున్నా.. అందరూ కలిసి పనిచేస్తారని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



## బీసీ బిల్లుపై కాంగ్రెస్ హ్యాండ్సప్

### 42% కోటా బాధ్యత బీజేపీదే

- రిజర్వేషన్లపై చేతులెత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ప్రజా వ్యతిరేకతను అధిగమించేందుకు ఢిల్లీలో కోటా కోసం హడావుడి చేయాలని నిర్ణయం
- 5,6,7 తేదీల్లో మంత్రులు, ఎంపీలతో ఢిల్లీకి
- 7న జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు పిలుపు
- ఏకాభిప్రాయంతో ఆమోదించిన మంత్రివర్గం
- ఎరువుల కొరత, పునాస కరువు కారణాలతో ప్రభుత్వంపై రైతుల్లో వ్యతిరేకత ఉన్నట్టు చర్చ
- కోటా లేకుండా ఎన్నికలకెళ్తే నష్టమేనని వాదన




2

## బీజేపీ నా ఇల్లు.. రమ్మంటే వెళ్తాను

- ఇతర పార్టీల నుంచి తనకు ఆహ్వానం రాలేదన్న రాజాసింగ్
- బీజేపీ అధికారంలోకి రావాలనేది ప్రతి కార్యకర్త కోరిక అని వ్యాఖ్య
- ఢిల్లీ పెద్దలు పిలిచాక ఎందుకు రాజీనామా చేశానో చెబుతానని వెల్లడి



3

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి భారీగా ప్రైవేట్ సెక్యూరిటీ

- ప్రభుత్వం తరపున ఇప్పటికే నలుగురు గన్‌మన్‌లు
- తాజాగా 14 మంది ప్రైవేటు గన్‌మన్‌లతో మరింత భద్రత
- ఇటీవల ముఖ్యమంత్రిపై విమర్శల నేపథ్యంలో పార్టీ తరపున భద్రత పెంచిన బీఆర్ఎస్



2

## ఒకటే స్టాంపు పేపర్!

- రూ.20, రూ.50 ఎన్‌జేఎస్ పేపర్ల రద్దు యోచన
- అన్నింటికీ రూ.100 స్టాంపు పేపరే వాడకం
- కొన్ని వర్గాలకు, కొన్ని పనుల్లో 'స్టాంపు' మినహాయింపు
- బూట్ పద్ధతిలో చేపట్టే పనులపై 0.5 శాతం స్టాంపు డ్యూటీ
- సరికొత్త విధానంపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు




3

## ఆగస్టు 8న కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ..

- బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శ
- బీసీ రిజర్వేషన్ల అంశాన్ని బీజేపీ, బీఆర్ఎస్‌ల పైకి నెడుతున్నారని ఆగ్రహం
- కార్పొరేషన్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపణ



3

## పార్లమెంట్‌లో 'ఆపరేషన్ సిందూర్' రచ్చ..

## సహనం కోల్పోయిన అమిత్ షా

- జై శంకర్ ప్రసంగాన్ని పదేపదే అడ్డుకున్న విపక్షాలు
- విపక్షాలు విదేశీ వాదనలను నమ్ముతున్నాయని అమిత్ షా ఎద్దేవా
- ఇలాగే అయితే వారు మరో 20 సంవత్సరాలు ప్రతిపక్షానికే పరిమితమవుతారని హెచ్చరిక



2

## సీఎం రమేష్ వ్యాఖ్యలు 'ఇయర్ ఆఫ్ ది జోక్'..



2

- ఆయన చరిత్ర రెండు తెలుగు రాష్ట్రాలకు తెలుసు!
- బీఆర్ఎస్ ఎన్నటికీ బీజేపీలో విలీనం కాదు
- సీఎం రమేష్ ఎప్పుడు బీజేపీలో చేరారు
- సీఎం రమేష్ మాటలకు విలువ ఉందా?

## కుర్చీ కాపాడుకునేందుకు సీఎం రేవంత్ కష్టపడుతున్నారు!

- ఖమ్మం, నల్గొండ నేతలు సీఎంను పని చేయనివ్వటం లేదు
- కుర్చీ కాపాడుకునేందుకు సీఎం కష్టపడుతున్నారు
- తుమ్మల రాజీనామాకు సిద్ధమా?



3

## ప్లాన్ మామూలుగా లేదుగా

- సృష్టి టెస్ట్ ట్యూబ్ కేసులో కొత్త కోణం..
- ఐవీఎఫ్ కోసం వస్తున్న దంపతులను సరగోసి వైపు మళ్లించినట్లు పోలీసులు గుర్తించారు



2

## బీసీ బిల్లు సాధన కోసం మూడు రోజుల దీక్ష

- బీసీ బిల్లు సాధన కోసం ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటలు దీక్ష చేస్తానన్న కవిత
- ఈ బిల్లు దేశానికి ఎంత అవసరమో చాటి చెప్పేందుకు దీక్ష అంటూ ప్రకటన
- బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు దీక్ష



2

# ఆగస్టు 8న కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ..

- బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శ
- బీసీ రిజర్వేషన్ల అంశాన్ని బీజేపీ, బీఆర్ఎస్‌ల పైకి నెడుతున్నారని ఆగ్రహం
- కార్పొరేషన్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపణ

**హైదరాబాద్ జూలై 29 (సిద్దిపేట పవర్):**

ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ జిల్లాలో బీసీల భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అమలుపై తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన బీసీ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తూ వస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున త్వరలోనే బీసీ ప్రతినిధుల బృందం రాష్ట్రపతిని కలవనుందని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చిందని మండిపడ్డారు. పారదర్శకత లేకుండా కులగణన జరిపి, హడావుడిగా అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లును పెట్టిందన్నారు. రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగానే ఆర్డినెన్స్ తీసుకొస్తామనడం రాజ్యాంగ విరుద్ధం. 9వ షెడ్యూల్‌లో చేర్చితేనే చట్టబద్ధత లభిస్తుందని అసెంబ్లీలో తాము స్పష్టం చేసినం. అమలు కాదని తెలిసే కాలయాపన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మభ్య పెడుతుందన్నారు.

ఢిల్లీలో ధర్నా చేస్తామనడం కొత్త డ్రామాకు కాంగ్రెస్ కుట్ర. బిజెపి, కాంగ్రెస్ పార్టీల వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్తాము. మీ చేతుల్లోనే ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీలో 42 శాతం రిజర్వేషన్ ఎందుకు అమలు చేయరు. మిగిలిన మూడు మంత్రి పదవులను బీసీలకు ఇచ్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. వివిధ ప్రభుత్వ శాఖలలో కూడా బీసీలను అణచివేస్తున్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా ఎన్నికలు జరిపితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.



# బీసీ బిల్లుపై కాంగ్రెస్ హ్యాండ్సప్

- 42% కోటా బాధ్యత బీజేపీదే
- రిజర్వేషన్లపై చేతులెత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ప్రజా వ్యతిరేకతను అధిగమించేందుకు ఢిల్లీలో కోటా కోసం హడావుడి చేయాలని నిర్ణయం
- 5,6,7 తేదీల్లో మంత్రులు, ఎంపీలతో ఢిల్లీకి
- 7న జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు పిలుపు
- ఏకాభిప్రాయంతో ఆమోదించిన మంత్రివర్గం
- ఎరువుల కొరత, పునాస కరువు కారణాలతో ప్రభుత్వంపై రైతుల్లో వ్యతిరేకత ఉన్నట్టు చర్చ
- కోటా లేకుండా ఎన్నికలకెళ్తే నష్టమేనని వాదన

**హైదరాబాద్ జూలై 29 (సిద్దిపేట పవర్):**

బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. భవిష్యత్తు కార్యాచరణపై ఢిల్లీ మీదనే భారం మోపింది. ఇందుకోసం రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఢిల్లీ వెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆగస్టు 5,6,7 తేదీల్లో ఢిల్లీ వెళ్లి అక్కడే లాబీయింగ్, ధర్నాలు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42% రిజర్వేషన్లు, గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్ ముసాయిదాపై చర్చ జరిగింది. పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు ముగిసిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై మంత్రివర్గంలో చర్చ జరిగినట్టు తెలిసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఆమోదించి పంపిన రెండు బీసీ బిల్లులు కేంద్రం వద్ద, ఆర్డినెన్స్ ముసాయిదా గవర్నర్ వద్ద పెడింగ్‌లో ఉన్న విషయాన్ని మంత్రివర్గం చర్చించినట్టు సమాచారం.

**సాధ్యం కాదన్న నిపుణుల కమిటీ**

కులగణనపై స్వతంత్ర నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికలో న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని, 50% పరిమితిని తొలగించకుండా బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం అసాధ్యమని న్యాయ నిపుణులు సూచించినట్టు సమాచారం. ఇందుకోసం గతంలో సుప్రీంకోర్టులో వీగిపోయిన వివిధ రాష్ట్రాల కేసులను న్యాయ నిపుణులు ప్రస్తావించినట్టు సమాచారం. నిపుణుల సూచనలతో భవిష్యత్ కార్యక్రమంపై మంత్రులు తర్జనభర్జనపడ్డట్టు సమాచారం. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి కల్పించుకుంటూ.. మన చేతిలో ఉన్నంతవరకు చేశామని, కేంద్రం అడ్డుకుంటే మనమేం చేస్తామని వ్యాఖ్యానించినట్టు తెలిసింది.

దీంతో బీసీ రిజర్వేషన్లు అమలు బాధ్యతను బీజేపీ మీదకు నెట్టాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీలో ఆమోదించి పంపిన రెండు బీసీ బిల్లులు కూడా ప్రస్తుతం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, ఎలాగూ బంతి కేంద్రం కోర్టులోనే ఉన్నది కాబట్టి, రిజర్వేషన్ల అమలు బాధ్యతలు కూడా బీజేపీ మీదనే పెట్టాలని మంత్రివర్గం నిర్ణయించినట్టు తెలిసింది. ప్రజా వ్యతిరేకతను అధిగమించడానికి ఢిల్లీలో రాజకీయ హల్‌చల్ చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. అందుకోసం ఆగస్టు 5,6,7 తేదీల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు, ఎంపీలతో కలిసి ఢిల్లీకి వెళ్లాలని మంత్రివర్గం ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నది. ఈ మూడు రోజులు ఢిల్లీలోనే ఉండి రాష్ట్రపతి ద్రౌపదిముర్మ, ప్రధాని మోదీ, కేంద్రమంత్రులను కలవడంతోపాటు ఇండియా కూటమి మద్దతు కోరాలని మంత్రివర్గం నిర్ణయించింది.

**రిజర్వేషన్లు కొలిక్కి వచ్చాకే ఎన్నికలు**

చట్టపరంగా రిజర్వేషన్ల అమలుకు సాధ్యం కానప్పుడు పార్టీపరంగా రిజర్వేషన్లు కల్పిద్దామని సీఎం రేవంత్‌రెడ్డి సూచన చేసినట్టు సమాచారం. సీఎం సూచనను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తీవ్రంగా వ్యతిరేకించినట్టు తెలిసింది. బీసీలకు ఇంతకాలం ఆశపెట్టి, తీరా ఎన్నికల వేళ పార్టీపరమైన రిజర్వేషన్లు అంటే బీసీల నుంచి వ్యతిరేక వస్తుందని వారు హెచ్చరించినట్టు సమాచారం. 42% రిజర్వేషన్ల అంశం కొలిక్కి వచ్చిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేసుకుందామని సూచించినట్టు సమాచారం. ఇప్పటికే ఎరువుల కొరత, పునాస కరువు తదితర కారణాలతో రైతులు ప్రభుత్వం పట్ల వ్యతిరేక భావంతో ఉన్నారని, దీనికి తోడు బీసీ రిజర్వేషన్లు లేకుండా మొండిచెయ్యితో వెళ్తే నష్టపోతామని, క్షేత్రస్థాయిలో పరాభవం తప్పదని పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించినట్టు తెలిసింది. మంత్రుల సూచనలతో ఏకీభవించిన సీఎం రేవంత్‌రెడ్డి రిజర్వేషన్లు కొలిక్కి వచ్చిన తరువాతే ఎన్నికలకు వెళ్దామని, అప్పటివరకు ఎన్నికలను వాయిదా వేద్దామనే ఏకాభిప్రాయానికి మంత్రివర్గం వచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. మైక్రోబ్రూవరీల పాలసీలో సవరణలు, నాలుగు ప్రాంతాల్లో గోశాలల నిర్మాణం, గిగ్ వర్కర్ల పాలసీ తదితర అంశాల మీద కూడా క్యాబినెట్ చర్చించినట్టు సమాచారం.




**సీతారామ ప్రాజెక్ట్ అంచనా వ్యయం 19,325 కోట్లు**

సమీకృత సీతారామ బహుళార్ధక సాధక ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.19,325 కోట్లకు సవరించారు. ఈ మేరకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.13,057 కోట్లతో బీఆర్ఎస్ ప్రభుత్వం 2018లో ఆమోదం తెలిపింది. తాజాగా ఆ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.19,325 కోట్లకు సవరించింది. సోమవారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి ఫేజ్ 3లోని ప్యాకేజీ2 పనులను సైతం రూ.526 కోట్ల నుంచి రూ.1,348 కోట్లకు సవరించింది. అదేవిధంగా నాగార్జునసాగర్ ఎడమకాలువ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌పై ముక్తేశ్వరపురం, గనపవరం మేజర్ కెనాల్ చివరి ఆయకట్టుకు నీరందించేందుకు సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం బుగ్గమందారం గ్రామంలో కృష్ణా నదిపై నిర్మించతలపెట్టిన రాజీవ్‌గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు రూ.415 కోట్లతో పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సదరమాట్ బరాజ్ అంచనా వ్యయాన్ని రూ.516 కోట్ల నుంచి రూ.676 కోట్లకు సవరించారు. మోడికుంట వాగు ప్రాజెక్టు వ్యయాన్ని రూ.522 కోట్ల నుంచి రూ.714 కోట్లకు సవరిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా ఈ సమావేశానికి మంత్రి శ్రీధర్‌బాబు హాజరు కాలేదు.

**బీసీ మంత్రులను లెక్కచేయని సీపీఆర్వో**

సెక్రటేరియట్ సాక్షిగా సీపీఆర్వో మల్సూర్ బీసీ మంత్రులను అవమానించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రివర్గ సమావేశం సోమవారం రాత్రి 8 గంటలకు ముగిసింది. బీసీ రిజర్వేషన్ల అంశమే ప్రధాన ఎజెండా కాబట్టి, సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించాలని బీసీ మంత్రులకు సూచించారు. దీంతో బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండ సురేఖ కలిసి మంత్రి వాకిటి శ్రీహరి చాంబర్‌లో కూర్చున్నారు. మీడియాకు వెల్లడించాల్సిన అంశాలను వీరికి సీపీఆర్వో మల్సూర్ బ్రీఫింగ్ చేయాల్సి ఉన్నది. అయితే, సీపీఆర్వో మాత్రం 'బీసీ మంత్రులే కదా' అని సమావేశం ముగిసిన వెంటనే తన బాధ్యతను వేరొకరికి అప్పగించి వెళ్లిపోయినట్టు బీసీ మంత్రులు గుర్తించారు. ఆయన కోసం దాదాపు 50 నిమిషాలపాటు ఎదురుచూసిన మంత్రులు ఓపిక నశించి మీడియా సమావేశాన్ని రద్దు చేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.

# జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో 'కూటమి' పోటీ..

- మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యం
- జుబ్లీహిల్స్‌లో కూటమి పోటీ చేస్తుందనే ప్రచారం
- కూటమి పోటీ చేసే ప్రతిపాదన రాలేదన్న మాధవ్

**హైదరాబాద్ జూలై 29 (సిద్దిపేట పవర్):**

తెలంగాణలోని జుబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ స్పందించారు. జుబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గత నెలలో మరణించడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, బీజేపీ గెలుస్తామనే ధీమాతో ఉన్నాయి. ఆయా పార్టీల్లో అప్పుడే టిక్కెట్ కోసం ఆశావహులు తమ తమ ప్రయత్నాలు చేస్తున్నారు.

ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఈ ప్రయోగం చేసే అవకాశాలు ఉన్నాయనే చర్చ సాగుతోంది.

ఈ చర్చ నేపథ్యంలో ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ మాట్లాడుతూ, జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసే ప్రతిపాదన ఏమీ రాలేదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు, తెలంగాణ పరిస్థితులు వేర్వేరుగా ఉంటాయని ఆయన తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాల కోసం తాము పనిచేస్తుంటామని ఆయన అన్నారు. అయితే ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం స్వతంత్రంగా పనిచేయడం బీజేపీ ప్రత్యేకత అని తెలిపారు. అధిష్ఠానానిదే తుది నిర్ణయమని ఆయన తెలిపారు.




# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి భారీగా ప్రైవేట్ సెక్యూరిటీ

- ప్రభుత్వం తరపున ఇప్పటికే నలుగురు గన్‌మన్‌లు
- తాజాగా 14 మంది ప్రైవేటు గన్‌మన్‌లతో మరింత భద్రత
- ఇటీవల ముఖ్యమంత్రిపై విమర్శల నేపథ్యంలో పార్టీ తరపున భద్రత పెంచిన బీఆర్ఎస్

**హైదరాబాద్ జూలై 29 (సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ నాయకుడు, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ప్రైవేటు సెక్యూరిటీని ఏర్పాటు చేసింది. ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికైనందున ప్రభుత్వం పరంగా ఆయనకు నలుగురు గన్‌మన్‌లు ఉన్నారు. తాజాగా బీఆర్ఎస్ ఆయనకు అదనంగా మరో 14 మంది ప్రైవేటు గన్‌మన్‌లను నియమించింది.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఆయన విమర్శలకు కాంగ్రెస్ నాయకులు సైతం ప్రతి విమర్శలు చేశారు. ముఖ్యమంత్రిపై ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు, ప్రజలు ఉరికించి కొడతారని కూడా కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో పాడి కౌశిక్ రెడ్డి పార్టీ తరపున పెద్ద ఎత్తున సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.



# సీఎం రమేష్ వ్యాఖ్యలు 'ఇయర్ ఆఫ్ ది జోక్'..

- ఆయన చరిత్ర రెండు తెలుగు రాష్ట్రాలకు తెలుసు!
- బీఆర్ఎస్ ఎన్నటికీ బీజేపీలో విలీనం కాదు
- సీఎం రమేష్ ఎప్పుడు బీజేపీలో చేరారు
- సీఎం రమేష్ మాటలకు విలువ ఉందా?

**హైదరాబాద్ జూలై 29 (సిద్దిపేట పవర్):**

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుంది అంటూ ఎంపీ సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యలు 'ఇయర్ ఆఫ్ ది జోక్' అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఎన్నటికీ బీజేపీలోనే కాదు.. ఏ పార్టీలో విలీనం కాదన్నారు. సీఎం రమేష్ ఎప్పుడు బీజేపీలో చేరారు అని, బీజేపీలో ఆయనకు ఉన్న పరపతి ఎంత అని ప్రశ్నించారు. కంచెగచ్చిబౌలి భూముల విషయంలో సీఎం రమేష్ మధ్యవర్తిగా ఉన్నారా? లేదా? అని తెలంగాణ ప్రజలకు సీఎం రమేష్ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీది తెలంగాణ భావజాలం అని, బీజేపీది ఆర్ఎస్ఎస్ భావజాలం అని పేర్కొన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వాళ్లకు బ్రోకరిజం చేసే సీఎం రమేష్ మాటలను తెలంగాణ ప్రజలు పట్టించుకోవద్దని కొప్పుల ఈశ్వర్ చెప్పుకొచ్చారు.

'బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుంది అంటూ ఎంపీ సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యలు ఇయర్ ఆఫ్ ది జోక్. సీఎం రమేష్ ఎప్పుడు బీజేపీలో చేరారు, బీజేపీలోఆయనకు ఉన్న పరపతి ఎంత. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కంచె గచ్చిబౌలి భూముల విషయంలో సీఎం రమేష్ మధ్యవర్తిత్వం వహించి 10 వేల కోట్ల రుణాలు ఇప్పించారన్నారు. దీనికి సీఎం రమేష్ సమాధానం చెప్పకుండా, విలీనం అంశం ఎందుకు మాట్లాడుతున్నారు. కంచెగచ్చిబౌలి భూముల విషయంలో సీఎం రమేష్ మధ్యవర్తిగా ఉన్నారా? లేదా తెలంగాణ ప్రజలకు చెప్పాలి. కేటీఆర్ నా ఇంటికి వచ్చి కలిశారని అంటున్న సీఎం రమేష్.. నీ కంపెనీ కోసం, నీ కాంట్రాక్టుల కోసం అధికారంలో వున్నప్పుడు కేటీఆర్ వెంటపడలేదా?. బీఆర్ఎస్ ఎన్నటికీ బీజేపీలోనే కాదు ఏ పార్టీలో విలీనం కాదు. ఇప్పటివరకు బీఆర్ఎస్ బీజేపీతో పొత్తు పేట్టు కోలేదు. భవిష్యత్తులో బీజేపీతో బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి పొత్తు ఉండదు. బీఆర్ఎస్ పార్టీది తెలంగాణ భావజాలం... బీజేపీది ఆర్ఎస్ఎస్ భావజాలం' అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

'రేవంత్ రెడ్డి ఆఫీస్ నుంచి వచ్చిన స్క్రిప్ట్ సీఎం రమేష్ చదువుతున్నారు. టీడీపి నుంచి రాజ్యసభ ఎంపీ అయ్యి ఈడీ, సీబీఐ కేసులకు భయపడి బీజేపీలో చేరిన సీఎం రమేష్ మాటలకు విలువ ఉందా?. సీఎం రమేష్ చరిత్ర రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలుసు. ఆంధ్రా ఎంపీ సీఎం రమేష్ అక్కడ ఉన్న కుల పంచాయతీలు తెలంగాణకు తీసుకురావాలని చూస్తున్నారు. ఆయన లాంటి వాళ్ళతో తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. సీఎం రమేష్ ప్రస్తావన చేసిన కమ్మ, రెడ్డి సామాజిక వర్గాలకు కేసీఆర్ సీఎంగా వున్నప్పుడు ఉన్న ప్రాధాన్యత ఇప్పుడు ఉందా?. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కమ్మ, రెడ్డి సామాజిక వర్గాల వారు అత్యధికంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఎంపీలుగా, పార్టీ పదవుల్లో ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీని అస్థిరపరచాలని రేవంత్ రెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ సీఎం రమేష్ చదివారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ నాయకత్వానికి అన్ని వర్గాలు మద్దతు తెలిపాయి. 2023లో బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోయినా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎక్కువ సీట్లు గెలిచింది. సెటిలర్స్, కమ్మ, రెడ్డి, అన్ని సామాజిక వర్గాల వారు కేసీఆర్, కేటీఆర్ నాయకత్వానికి ఆమోదం తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తున్న సామాజికవర్గాల వారిని కేటీఆర్ ఎట్లా తిడతారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వాళ్లకు బ్రోకరిజం చేసే సీఎం రమేష్ మాటలను తెలంగాణ ప్రజలు పట్టించుకోవద్దు' అని కొప్పుల ఈశ్వర్ సూచించారు.



# ప్లాన్ మామూలుగా లేదుగా

- సృష్టి టెస్ట్ ట్యూబ్ కేసులో కొత్త కోణం..
- ఐవీఎఫ్ కోసం వస్తున్న దంపతులను సరగోసి వైపు మళ్లించినట్లు పోలీసులు గుర్తించారు

**హైదరాబాద్ జూలై 29 (సిద్దిపేట పవర్):**

సృష్టి టెస్ట్ ట్యూబ్ కేసులో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఐవీఎఫ్ కోసం వస్తున్న దంపతులను సరగోసి వైపు మళ్లించినట్లు పోలీసులు గుర్తించారు. ఐ వి ఎఫ్ అయితే రెండు మూడు లక్షలు మాత్రమే వస్తాయని భావించింది నమ్రత.. సరోగసి అయితే దంపతుల ఆర్థిక స్తోమతను బట్టి వసూలు చేయొచ్చని భావించింది. సరోగసి కోసం 30 నుంచి 50 లక్షల రూపాయలను వసూలు చేసింది నమ్రత. ఇప్పటికే 30 మందికి పైగా సరోగసి కోసం డబ్బులు కట్టినట్లు గుర్తించారు. పోలీసులకు సరోగసి బాధితుల లిస్ట్ లభ్యమైనట్లు సమాచారం.

ఐవీఎఫ్ కోసం వస్తున్న వారు హైదరాబాద్ సెంటర్ ను కాంటాక్ట్ చేస్తే వైజాగ్ కి పంపించి డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. వైజాగ్ కి వచ్చే దంపతులను విజయవాడ హైదరాబాద్ పంపించి వసూళ్లకు పాల్పడ్డారు. దంపతులకు అనుమానం రాకుండా సరోగసి మదర్ తో కాంటాక్ట్ లేకుండా జాగ్రత్త పడింది నమృత. ఇప్పటివరకు ఎన్ని సరోగసిలు జరిగాయన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.




# పార్లమెంట్‌లో 'ఆపరేషన్ సిందూర్' రచ్చ.. సహనం కోల్పోయిన అమిత్ షా

- జై శంకర్ ప్రసంగాన్ని పదేపదే అడ్డుకున్న విపక్షాలు
- విపక్షాలు విదేశీ వాదనలను నమ్ముతున్నాయని అమిత్ షా ఎద్దేవా
- ఇలాగే అయితే వారు మరో 20 సంవత్సరాలు ప్రతిపక్షానికే పరిమితమవుతారనిహెచ్చరిక


**న్యూఢిల్లీ జూలై 29 (సిద్దిపేట పవర్):**


లోక్‌సభలో 'ఆపరేషన్ సిందూర్'పై జరిగిన చర్చ తీవ్ర రచ్చకు దారితీసింది. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌ను విపక్షాలు పదేపదే అడ్డుకోవడంతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహనం కోల్పోయారు. విపక్షాలు దేశ విదేశాంగ మంత్రిని నమ్మకుండా, విదేశీ వాదనలను నమ్ముతున్నాయని తీవ్రంగా విమర్శించారు.

పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన కాల్పుల విరమణ వాదనలను జైశంకర్ ఖండించారు. మోదీ, ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలను విపక్షాలు అడ్డుకోవడంతో అమిత్ షా సభలో జోక్యం చేసుకొని విపక్షాలపై విరుచుకుపడ్డారు.

"విపక్షాలు తమ దేశ విదేశాంగ మంత్రిని నమ్మకుండా, ఇతర దేశాలపై నమ్మకం ఉంచడం ఆక్షేపణీయం. వారి పార్టీలో విదేశీ ప్రాముఖ్యతను నేను అర్థం చేసుకోగలను. కానీ దానిని ఈ సభపై రుద్దడం సరికాదు. అందుకే వారు ఈ రోజు విపక్ష బెంచీలపై ఉన్నారు. రాబోయే 20 సంవత్సరాలు వారు అక్కడే ఉంటారు" అని అమిత్ షా ఘాటుగా విమర్శించారు.

విపక్షాలు అడ్డుకోవడం కొనసాగించడంతో షా మరోసారి జోక్యం చేసుకున్నారు "వారి నాయకులు మాట్లాడినప్పుడు మేం ఓపికగా విన్నాం. రేపు నేను వారు చెప్పిన అబద్ధాలను జాబితా చేస్తాను. ఇప్పుడు వారు సత్యాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఇంత ముఖ్యమైన అంశంపై విదేశాంగ మంత్రి మాట్లాడుతుంటే ఇలాంటి అడ్డంకులు సరైనవా?" అని ఆయన హెచ్చరించారు.





# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**నంగునూరు జులై 29 (సిద్ధిపేట పవర్)**

నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో గల శ్రేష్ఠ ఫంక్షన్ హాల్ లో నంగునూరు మండలానికి చెందిన లబ్ధిదారులకు 1373 నూతన రేషన్ కార్డులను రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన మరియు గనుల శాఖ మరియి జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.హైమావతి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగర్వాల్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పేద ప్రజలు కోవిడ్ టైమ్ లో సొంత పైసలు ఖర్చుతో పుస్తెలు తాకట్టు పెట్టి వైద్యం చేయించుకున్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం 2లక్షల రూపాయల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్య సేవలకు అందించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 10 లక్షల రూపాయల వరకు పెంచి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేస్తుంది. అని అత్యవసర వైద్య సేవలకు 5 లక్షల రూపాయల వరకు loc ఇస్తున్నాము. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న వారికి సంవత్సరం కాలంగా 900 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇచ్చాము. బీద విద్యార్థులకు మంచి విద్యను అందించాలని 10,000 టీచర్ ఉద్యోగాలను భర్తీ చేశాము. రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం డిసెంబర్ వరకు సుమారు 1 లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తాము. మిగతా 1 లక్షా ఉద్యోగలను రానున్న 3 సంవత్సరాలలో భర్తీచేస్తాం అని జిల్లాలోని ఏ స్కూల్లో నైనా ఇబ్బందులుంటే జిల్లా కలెక్టర్ దృష్టికితీసుకురండి సరిచేస్తాముఅన్నారు సిద్దిపేట ప్రాంతంలో 200 కోట్లతో ఇంటిగేటెడ్ ప్రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నము గత పది ఏండ్లుగా 2BHK ఎవరికీ ఇవ్వలేదు. కానీ ఈ ప్రభుత్వం అర్హత ఉన్న అందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తుంది. 3500 ఇండ్లను సిద్దిపేట నియోజకవర్గానికి ఇచ్చాము. జిల్లాలో మొత్తం 10 వేల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాము. 200 యూనిట్లవరకు ఫ్రీ కరంట్, మహిళలకు వడ్డీలేని రుణాలు, సొలార్ యూనిట్లు, ఫ్రీ బస్ రవాణా, మహిళా సంఘాలకు బస్, ఇందిరమ్మ క్యాంటిన్లను ఆర్థికంగా ఎదిగేందుకు అందిస్తున్నాం. 26 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలను జిల్లాకు అందించాము. రాష్ట్ర ప్రభుత్వం 9 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ లో పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా సన్నబియ్యం సరఫరా చేస్తుంది. సన్నరకాలకు 500 బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సాహస్తుంది. అర్హత ఉన్న వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందిస్తాము. బీద ప్రజలకోసం ప్రభుత్వం పనిచేస్తుంది అని చెప్పారు జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల ఎదురు చూపుల అనంతరం ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తుంది. కొత్త రేషన్ కార్డులు మరియు పాత రేషన్ కార్డులలో కొత్తగా లబ్ధిదారులను చేర్చడంతో 1 లక్షా 56వేల మంది కొత్తగా జిల్లాలో లబ్ది జరుగుతుంది. నంగునూరు మండలంలో 7172 మంది లబ్ధిదారులు 6 కేజీలా సన్నబియ్యం కొత్తగా పొందనున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కడెం లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగర్వాల్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు





# ఒకటే స్టాంపు పేపర్!




- రూ.20, రూ.50 ఎన్‌జేఎస్ పేపర్ల రద్దు యోచన
- అన్నింటికీ రూ.100 స్టాంపు పేపరే వాడకం
- కొన్ని వర్గాలకు, కొన్ని పనుల్లో 'స్టాంపు'మినహాయింపు
- బూట్ పద్ధతిలో చేపట్టే పనులపై 0.5 శాతం స్టాంపు డ్యూటీ
- సరికొత్త విధానంపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు

**హైదరాబాద్ జూలై 29(సిద్దిపేట పవర్):**

సరికొత్త స్టాంపుల విధానాన్ని అమల్లోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ప్రస్తుతం ఉన్న నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్లలో రూ.20, రూ.50 విలువగల పేపర్లను రద్దుచేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది. బహుళ ప్రయోజనకరంగా ఉపయోగించే నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్ల (ఎన్‌జేఎస్) విధానంతోపాటు అనేక అంశాల్లో మార్పులు చేస్తూ కొత్త స్టాంపుల విధానాన్ని అమల్లోకి తెచ్చేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు మొదలుపెట్టింది. కొత్త విధానంలో స్టాంపు డ్యూటీ విధింపు, మినహాయింపుల్లో కూడా మార్పులు రానున్నాయి. కొత్త పాలసీ ప్రభుత్వ పరిశీలనలో ఉందని, చర్చల అనంతరం దీనికి తుదిరూపు ఇస్తారని రిజిస్ట్రేషన్ల శాఖ వర్గాల ద్వారా తెలిసింది.

**లాభం లేదు.. భారమే అధికం**

రాష్ట్రంలో ప్రస్తుతం రూ.20, రూ.50, రూ.100 స్టాంపు పేపర్లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం లైసెన్సులు జారీ చేసిన స్టాంపు వెండార్లతో పాటు రిజిస్ట్రేషన్ల శాఖ వీటిని ప్రజలకు అందుబాటులో ఉంచుతోంది. రూ.50 వేల విలువ వరకు జరిగే లావాదేవీలకు రూ.20.. రూ.లక్ష లోపు లావాదేవీలకు రూ.50.. రూ.లక్ష కంటే ఎక్కువ విలువ ఉండే లావాదేవీలకు రూ.200 చొప్పున (రూ.100 స్టాంపు పేపర్లు రెండు) స్టాంపు పేపర్లను ఉపయోగిస్తున్నారు. పలు రకాల అఫిడవిట్లు, డిక్లరేషన్లు, ఒప్పంద పత్రాలు, సేల్‌డీడ్‌లు, కంపెనీల మధ్య ఒప్పందాలు తదితర అనేక లావాదేవీల్లో వీటిని ఉపయోగిస్తుంటారు.

ప్రస్తుతం భౌతికమైన స్టాంపు పేపర్లతోపాటు ఆన్‌లైన్ ఫార్మాట్ (ఫ్రాంకింగ్)లో ఈ స్టాంపు పేపర్లు అందుబాటులో ఉంటున్నాయి. వీటిని నాసిక్‌లోని ముద్రణాలయం నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. అయితే, వీటి నిర్వహణ, సీలింగ్, పేపర్, రవాణా లాంటి ఖర్చులు కలిపితే రూ.20, రూ.50 స్టాంపులను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వానికి వాటి విలువ కంటే ఎక్కువ ఖర్చవుతోందని, స్టాంపు వెండార్లకు ఇచ్చే 5 శాతం కమీషన్ కలిపితే వీటి అమ్మకాల వల్ల ప్రభుత్వంపై అధిక భారం పడుతోందని రిజిస్ట్రేషన్ల శాఖ వర్గాలు చెబుతున్నాయి.

ఈ నేపథ్యంలో రూ.20, రూ.50 స్టాంపు పేపర్లను రద్దు చేయాలని, రూ.100 విలువైన పేపర్లను మాత్రమే అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా స్టాంపు పేపర్ల సరఫరా నుంచి ప్రభుత్వం పూర్తిగా తప్పుకుని ఫ్రాంకింగ్ విధానంలో మాత్రమే ముందుకెళ్లేలా కొత్త పాలసీలో పెట్టాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ప్రతి లావాదేవీకి రూ.100 స్టాంపు పేపర్లు కొనుగోలు చేయడం విద్యార్థులు, రైతులు వంటి వర్గాలకు భారమవుతుందని భావించి.. ఆయా వర్గాలు ప్రభుత్వ భాగస్వామ్యం ఉన్న కార్యక్రమాల్లో ఇచ్చే అఫిడవిట్లు, డిక్లరేషన్లను మాత్రం ఉచితంగా ఇచ్చేలా పాలసీలో మార్పులు తేవాలనే ప్రతిపాదనను కూడా పరిశీలిస్తున్నారు.

**కొందరికి మినహాయింపు**

స్టాంపు డ్యూటీ విషయంలోనూ కొత్త పాలసీలో మార్పులు తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. భూములు లేదా ఆస్తులను మహిళల పేరిట రిజిస్ట్రేషన్ చేస్తే స్టాంపు డ్యూటీలో 1 శాతం మినహాయింపు ఇవ్వాలని యోచిస్తోంది. కాంట్రాక్టు పనులకు ప్రస్తుతం గరిష్ఠంగా రూ.200 స్టాంపు డ్యూటీ విధిస్తుండగా ఇకపై 'బూట్' పద్ధతిలో నిర్వహించే కాంట్రాక్టు పనులకు స్టాంపు డ్యూటీని విధించాలని, మొత్తం పని విలువలో 0.5 శాతాన్ని డ్యూటీ కింద వసూలు చేయాలని, ఈ మొత్తం గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు ఉండేలా కొత్త పాలసీలో ప్రతిపాదనలు సిద్ధమవుతున్నట్టు సమాచారం.



# సమస్యల తీర్చడానికి ఇంచార్జ్ నా... సీఎం అబద్ధాల ప్రచారానికి ఇంచార్జ్ మంత్రి నా...

**జిల్లా మంత్రి పై మండిపడ్డ బి ఆర్ ఎస్ నేతలు...**

**సిద్దిపేట పవర్:**

ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి అయిన వివేక్ వెంకటస్వామి ప్రజల సమస్యలు తీర్చడానికి ఇన్చార్జిగా ఉంటారో..... సీఎం అబద్దాల ప్రచారానికి ఇన్చార్జిగా ఉంటారో తేల్చుకోవాలని బి ఆర్ ఎస్ నాయకులు పాల సాయిరాం, ఎల్లారెడ్డి, సోమిరెడ్డి, శ్రీ హరి యాదవ్ అన్నారు. తన పేరులో వివేకం ఉంది కానీ సిద్దిపేట జిల్లాపై తాను మాట్లాడే మాటల్లో వివేకం లేదని ఆరోపించారు. సిద్దిపేటలో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో చప్పట్ల కోసం ప్రజలను బతిలాడుకోవడం సిగ్గుచేటన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డి, సోమిరెడ్డిలతో కలిసి వారు మాట్లాడారు. రేషన్ కార్డుల విషయంలో ఇన్చార్జి మంత్రి వివేక్ మాట్లాడింది పూర్తిగా అవాస్తవమన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆరు లక్షల 70 వేల రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. కానీ మంత్రి వెంకటస్వామి మాత్రం గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఏమీ ఇవ్వలేదని..... తామే రేషన్ కార్డు సృష్టికర్తలు అన్నట్లుగా మాట్లాడడం సరికాదన్నారు. గత ప్రభుత్వంలో ఏ రోజు కూడా రైతులు యూరియా కోసం రోడ్డెక్కింది లేదన్నారు కానీ ఇప్పుడు యూరియా దొరక్క రైతులు అవస్థలు పడుతున్నారని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ల విషయంలో ఏమి తెలుసుకోకుండా వివేక్ మాట్లాడుతున్నాడని.... తన నియోజకవర్గానికి వెళ్లే రోడ్డులో ఉన్న సిద్దిపేటలో, కరీంనగర్ లో డబుల్ బెడ్ రూమ్ లు ఉంటాయని ఒకసారి వాటిని చూడాలని హితువు పలికారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా వివేక్ నియమితులయితే జిల్లా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందనుకున్నాము కానీ జిల్లా గురించి ఇంకా చులకనగా మాట్లాడుతాడు అనుకోలేదన్నారు. గతంలో తన తండ్రి సిద్దిపేటకు ప్రాతినిధ్యం వహించిన విషయం గుర్తు చేస్తూ తన తండ్రి వెంకటస్వామి పేరును మంత్రి వివేక్ పూర్తిగా కరాబ్ చేస్తున్నారని ఆరోపించారు. 95% పూర్తయిన వెయ్యి పడకల ఆసుపత్రికి ఐదు శాతం నిధులు మంజూరు చేయమని మాజీ మంత్రి హరీష్ రావు అడిగితే.... ఇంత చిన్న జిల్లాకు వెయ్యి పడకల ఆసుపత్రి అవసరమా అన్నట్లుగా మాట్లాడినందుకు జిల్లా ప్రజలకు వివేక వెంకటస్వామి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ఆ ఊసు ఎందుకు ఎత్తడం లేదని ప్రశ్నించారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయమని అడిగితే మంత్రి వివేక్ సమాధానం చెప్పలేదన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా ప్రజల సమస్యలు తీర్చడానికి, జిల్లాను అభివృద్ధి చేయడానికి రావాలి తప్ప అబద్ధాల ప్రచారానికి వస్తే సహించేది లేదని చెప్పారు. ఇకనైనా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తన తీరు మార్చుకొని జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ బాల మల్లు, కౌన్సిలర్ సుందర్, మోహిజ్, రాములు, ఆంజనేయులు, సాయి ప్రేమ్, శ్రీనివాస్ రెడ్డి, బాబు పలువురు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల సంక్రామించు వ్యాధుల పై అవగాహన కార్యక్రమం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

సిద్దిపేట జిల్లా కలెక్టరు జిల్లా వైద్యాధికారి అదేశాల మేరకు మంగళవారం రోజున సోషల్ వెల్ఫేర్ ఎస్ సి గర్ల్స్ ఎస్ సి బాయ్స్ హాస్టల్ జగదేవపూర్ నందు వర్షాకాలం లో అంటువ్యాదులు విషజ్వరాలు ప్రబలకుండా తిమోపాస్ ద్రావణంతో యాంటీ లార్వా అల్ఫా సై ఫర్ మెట్రిన్ ద్రావణంతో అడల్ట్ మస్కిటోను నిర్మూలించుటకు స్ప్రేయింగ్ నిర్వహించడం జరిగింది. పిల్లలకు సీజనల్ వ్యాధుల పట్ల దోమల ద్వారా సంక్రమించే వ్యాధులు గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజవెల్ డివిజన్ సబ్ యూనిట్ ఆఫిసర్ బి శ్రీనివాస్ కుమార్ , హెల్త్ అసిస్టెంట్ జితెందర్ రెడ్డి రిటైర్డ్ ఫైలేరియా ఫిల్డ్ వర్కర్ రమేశ్ ఆశాలు స్వరూప నిర్మల తదితరులు పాల్గొన్నారు.




# నల్ల పోచమ్మ ఆలయం లో నాగుల పంచమి నాగేంద్రునికి పాలాభిషేకాలు ప్రత్యేక పూజలు

**సికింద్రాబాద్, జులై 29 :**

మంగళవారం బన్సిలాల్ పేట్ డివిజన్ పరిధిలోని మెట్ల బావి దగ్గర ఉన్న అతి పురాతనమైన మహిమగల శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నాగుల పంచమి ప్రత్యేక పూజలు ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి అభిషేకం నిర్వహించి ప్రత్యేక కుంకుమార్చన, పూజలు చేశారు. ఉదయం నుండి పుట్టలో పాలు పోయడానికి మహిళలు భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో ఆలయానికి విచ్చేసి నాగేంద్రుని పుట్టకు పసుపు కుంకుమ నైవేద్యాలను సమర్పించి పాలు పోసి తమ కోరికలు నెరవేర్చాలని కోరారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ నల్ల పోచమ్మ తల్లి చాలా మహిమగల అమ్మవారు అని కోరిన కోరికలు తీర్చి తల్లిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయనీ కీ విచ్చేసే భక్తులు నమ్ముతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో ఆలయానికి విచ్చేసిన మహిళ భక్తులకు తీర్థప్రసాదాలు ఆశీర్వాదాలు అందజేశారు.



# కుర్చీ కాపాడుకునేందుకు సీఎం రేవంత్ కష్టపడుతున్నారు!

- ఖమ్మం, నల్గొండ నేతలు సీఎంను పని చేయనివ్వటం లేదు
- కుర్చీ కాపాడుకునేందుకు సీఎం కష్టపడుతున్నారు
- తుమ్మల రాజీనామాకు సిద్ధమా?

**హైదరాబాద్ జూలై 29(సిద్దిపేట పవర్):**



ఖమ్మం, నల్గొండ జిల్లా నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పని చేయనివ్వటం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. సీఎం రేవంత్ కుర్చీ కాపాడుకోవాడం కోసమే తన సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందని, అందువల్లే మీనాక్షి నటరాజన్ పాదయాత్ర కూడా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. యూరియా విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి సవాల్ రామచంద్ర రావు సవాల్ విసిరారు. ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు సేకరిద్దాం అని, తనది తప్పైతే రాజీనామా చేస్తానంటూ సవాల్ చేశారు. యూరియా సరఫరా విషయంలో ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు తీసుకోవచ్చని, అందులో తాము చెప్పేది అబద్ధమైతే తాను రాజీనామాకు సిద్ధమని.. మరి తుమ్మల రాజీనామా చేస్తాడో చూడాలని రామచంద్ర రావు అన్నారు.

కమ్యూనిస్టులు ఖమ్మం జిల్లా వారి కంచుకోట అనుకుంటే భవిష్యత్‌లో ఖచ్చితంగా బీజేపీ అడ్డగా మారుతుందని రామచందర్ రావు పేర్కొన్నారు. 'చాలా మంది కమ్యూనిస్టులు బీజేపీలోకి వస్తామని అంటున్నారు. కమ్యూనిస్టులు దేశవ్యాప్తంగా కాదు, ప్రపంచ వ్యాప్తంగా తుడుచుకుపోయారు. కమ్యూనిస్టులను నేను అవమానించడం లేదు. ఒకటి రెండు చోట్ల ఆ పార్టీ, ఈ పార్టీతో పొత్తు పెట్టుకుని గెలిచారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలి, కానీ అందులో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించకూడదు. బీసీ బిల్లుకు బేషరతుగా మద్దతు ఇచ్చింది బీజేపీ మాత్రమే. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సిందే. ఒక్క శాతం తగ్గిన ఊరుకునేది లేదు' అని హెచ్చరించారు.

'మొన్న బండి సంజయ్ చెప్పాడు.. ఇది బీసీ రిజర్వేషన్ కాదు, ముస్లింల రిజర్వేషన్ అని. మేము ముస్లింలకు వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతుంది. ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదు. కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద దేశంలో ప్రతి రైతుకు డబ్బులు పడ్డాయి. ఖమ్మంలో కూడా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ, ఖమ్మం జిల్లా ప్రజలు బీజేపీ మీద విశ్వాసంతో ఉన్నారు. ఖమ్మం జిల్లాలో గెలుపే లక్ష్యంగా అందరూ పని చేయాలి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు.

# బీజేపీ నా ఇల్లు.. రమ్మంటే వెళ్తాను

- ఇతర పార్టీల నుంచి తనకు ఆహ్వానం రాలేదన్న రాజాసింగ్
- బీజేపీ అధికారంలోకి రావాలనేది ప్రతి కార్యకర్త కోరిక అని వ్యాఖ్య
- ఢిల్లీ పెద్దలు పిలిచాక ఎందుకు రాజీనామా చేశానో చెబుతానని వెల్లడి

**హైదరాబాద్ జూలై 29(సిద్దిపేట పవర్):**



కమలం పార్టీ తన పార్టీ అని, అది తన ఇల్లుగా భావిస్తానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. కొన్ని వారాల క్రితం బీజేపీకి రాజీనామా చేసిన రాజాసింగ్ తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడారు. తనకు ఇతర ఏ పార్టీ నుంచి ఆహ్వానం రాలేదని, బీజేపీ పిలిస్తే వెళతానని స్పష్టం చేశారు.

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రతి కార్యకర్త సంవత్సరాలుగా ఆశతో ఉన్నారని, కానీ ప్రతిసారి కొన్ని తప్పుల వల్ల పార్టీకి నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనతో సహా కొందరు నాయకుల వల్ల తప్పులు జరిగి ఉండవచ్చని, అందుకే పార్టీ అధికారంలోకి రాలేకపోయిందని అన్నారు. ఇలాంటి విషయాలను ఢిల్లీ పెద్దలకు చెప్పడానికి తాను రాజీనామా చేశానని స్పష్టం చేశారు.

నేడో రేపో తనను కేంద్ర పెద్దలు పిలిచి మాట్లాడనున్నారని, వారిని కలిసినప్పుడు తాను ఎందుకు రాజీనామా చేశానో వారికి చెబుతానని ఆయన అన్నారు. ఏదేమైనా బీజేపీ తన ఇల్లు అని, కేంద్రం పెద్దలు రమ్మంటే ఎప్పుడైనా వెళతానని (పార్టీలో తిరిగి చేరడం) రాజాసింగ్ తెలిపారు. తనను పార్టీ నుంచి ఎవరూ బయటకు పంపించలేదని, తానే వెళ్ళానని ఆయన చెప్పారు.

హరీశ్ రావు తనను కలిసి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించినట్లు జరిగిన ప్రచారాన్ని రాజాసింగ్ కొట్టిపారేశారు. బీఆర్ఎస్ లేదా కాంగ్రెస్ నాయకులు తనతో సంప్రదింపులు జరపలేదని, జరపబోరని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా హరీశ్ రావు, కేటీఆర్‌లతో సంబంధాలు ఉన్నప్పటికీ వారు తనను ఆహ్వానించలేదని అన్నారు. పార్టీని బలోపేతం చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు, ఆర్థిక వనరులు ఎలా సమకూర్చుకోవాలనే అంశంపై కాంగ్రెస్ బిజీగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఇక వారు తన గురించి ఎందుకు ఆలోచిస్తారని వ్యాఖ్యానించారు. తాను హిందూవాదినని, కాబట్టి వారికి తన అవసరం లేదని అన్నారు. వారికి కావాల్సింది మజ్లిస్ అని విమర్శించారు.

తాను తెలంగాణ శివసేన బాధ్యతలను తీసుకోనున్నట్లు వచ్చిన వార్తలను కూడా ఆయన కొట్టిపారేశారు. తాను శివసేన లేదా జనసేన లేదా టీడీపీలోకి వెళతారని సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరిగిందని, కానీ ఆ పార్టీలు బీజేపీతోనే కలిసి ఉన్నాయనే విషయాన్ని గుర్తించాలని అన్నారు.

"నేను రాజీనామా చేసిన సమయంలోనే ఓ మాట స్పష్టంగా చెప్పాను. రాజాసింగ్ బీజేపీలో ఉన్నా లేకపోయినా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఒక సైనికుడిగా ఉంటానని చెప్పాను. యోగి ఆదిత్యనాథ్, జేపీ నడ్డా, అమిత్ షా చేస్తున్న మంచి పనులకు ప్రచారం చేయడానికి మేం ముందుంటాం. ఇదే విషయాన్ని రాజీనామా చేసిన విషయంలో చెప్పాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను" అని అన్నారు.





## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్న మహిళలు.**

**సిద్దిపేట పవర్:**

నాగుల పంచమి పురస్కరించుకొని సిద్దిపేట పట్టణంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పుట్టలో పాలు పోసి నాగదేవత ఆశీర్వాదం తీసుకుంటే అంతా మంచే జరుగుతుందని నమ్మకంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నాగుల పంచమి రోజున పుట్టలో పాలు పోయడం అనాదిగా వస్తున్న ఆచారం. నాగుల పంచమిని పురస్కరించుకుని రంగదాంపల్లి స్వయంభు నాగదేవత అమ్మవారి దేవాలయంలోని పుట్ట వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు పుట్టలో పాలు పోసి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బోనాల శ్రీనివాస్ మాట్లాడారు. స్వయంభుగా వెలసిన రంగదాంపల్లి నాగదేవత అమ్మవారు కోరిన కోర్కెలను తీరుస్తూ భక్తుల కొంగు బంగారం గా విరాజిల్లుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్, నిర్వాహకులు వంగ రాజశేఖర్ రెడ్డి లావణ్య, అరవింద్, రాజిరెడ్డి, రవికిరణ్, రాకేష్, చంద్రయ్య, సత్యనారాయణ, సింగర్ శ్రీనివాస్, దేవి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ విద్యాబోధన అందించాలి

- **విద్యార్థులకు ఆహార పదార్థాలు సమయానికి అందించాలి.**
- **మారేడ్పల్లి గర్ల్స్ హైస్కూల్ ను సందర్శించిన కలెక్టర్ హరిచందన**

**సికింద్రాబాద్, జూలై 29 :**

విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం సికింద్రాబాద్ మారేడుపల్లి లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందాలని ముఖ్యంగా డిజిటల్ విద్యాబోధనపై విద్యార్థులకు ఎక్కువ మక్కువ కలిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. గత సంవత్సరం పదో తరగతిలో పదిమందికి పైగా విద్యార్థులు అత్యధిక మార్కుల సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు.ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించాలని సూచించారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని ఆ దిశగా విద్య బోధన ఉండాలని ఆమె సూచించారు. పాఠశాలలోని వివిధ సబ్జెక్టులలో వెనుకంజలో ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు యూనిఫామ్స్ టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ సమయానికి అందించారా అన్న విషయంతో పాటు విద్యార్థుల సంఖ్య తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం లో భాగంగా విద్యార్థులకు మెనూ ప్రకారం సరైన సమయానికి ఆహార పదార్థాలు అందించాలని ఆమె సూచించారు. అదే ప్రాంగణంలో ఉన్న ఇంటర్ కళాశాల, ప్రీ ప్రైమరీ పాఠశాలలో వసతులు, అందుతున్న విద్య బోధన పై సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం అందించే ఆహార పదార్థాలను పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, హెచ్ఎం మోహన్ ఆచారి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు



## ప్రకటించారు పదవిని ఇవ్వడం మర్చిపోయారు

- **తెలంగాణ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ కుటుంబాన్ని అగౌరవపరిచిన ప్రభుత్వం**
- **శ్వేత ఐలమ్మకు మహిళ కమిషన్ సభ్యురాలుగా బాధ్యతలు అప్పగించాలి**
- **గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షులు రాచమల్ల ఎల్లేష్**



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను విస్మరించడమే కాకుండా వారిని సమాజంలో అగౌరవ పరిచే విధంగా వ్యవహరిస్తుందని గజ్వేల్ నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆరోపించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం తెలంగాణ ప్రజల విముక్తి కోసం సాయుధ పోరాటం జరిపి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన చాకలి ఐలమ్మను కాంగ్రెస్ ప్రభుత్వం అగౌరపరిచిందని విమర్శించారు. గత పది నెలల క్రితం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్ర భారతి కళామందిరం వేదిక సాక్షిగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాకలి ఐలమ్మ ముని మనవరాలు శ్వేత ఐలమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలుగా పదవిని నియమిస్తున్నట్టు ప్రకటించారని పేర్కొన్నారు. అయితే పదవిని ప్రకటించి 10 నెలలు గడుస్తున్నప్పటికీ దానికి సంబంధించిన జీవోను ఇవ్వడం విస్మరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులకు సముచితమైన స్థానాన్ని ఇచ్చి సత్కరించుకుంటామని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు 'రేవు దాటిన తర్వాత తెప్ప తగిలేసిన ' విధంగా ఉందని మండిపడ్డారు. కాగా రజక జాతి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకుంటున్న షాద్ నగర్ ఎమ్మెల్యే ఇప్పటివరకు రజకులకు అమలు చేసిన పథకాలు ఏమిటో చెప్పాలని సవాల్ చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో అవగతమవుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శ్వేత ఐలమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలుగా పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించి రజకుల సంక్షేమానికి పాటుపడాలని ఆయన కోరారు.

## ఆగస్టు 3 న దివ్యాంగుల ఆసరా చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ

- **సన్నాహక సభకు ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి కి ఆహ్వానం**
- **దివ్యాంగులు, ఆసరా చేయూత పెన్షన్ దారుల పెద్ద ఎత్తున రావాలి**
- **విహెచ్పిఎస్, టిజిడిజెఎసి,ఎమ్మార్పిఎస్ నాయకుల పిలుపు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఆగస్టు 3 న నిర్వహించే దివ్యాంగుల ఆసరా చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి నీ విహెచ్పిఎస్, టీజీడిజెఏసి నాయకులు, ఎమ్మార్పిఎస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఉబ్బాని ఆంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో వివిధ అనుబంధ సంఘాలు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉబ్బాని ఆంజనేయులు మాదిగ, టిజిడిజెఏసి వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్నా గాని దివ్యాంగులు, ఆసర చేయూత పెన్షన్ దారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం దివ్యాంగులకు 4016 పెన్షన్ ను 6016కు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ, చేనేత, గీత కార్మికులకు 2016 పెన్షన్ ను 4016 కు అధికారంలోకి రాగానే పెంచుతానని చెప్పి ఇంతవరకు పెంచకపోవడంతో దివ్యాంగుల ఆత్మబంధువుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం ఆగష్టు 3న గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గంల చేయూత పెన్షన్ దారులు గజ్వేల్ పట్టణంలో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభను ఉదయం 10 గంటలకు గజ్వేల్ తూప్రాన్ రోడ్ ఔటర్ రింగ్ రోడ్ శోభ గార్డెన్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సన్నాహక సభ కు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది. కాబట్టి దివ్యాంగులు ఆసరా చేయూత పెన్షన్ దారులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా కో ఇన్చార్జ్ మల్లిగారి యాదగిరి మాదిగ, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ, ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగే మహేష్ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు మైసా రాములు మాదిగ, జగదేపూర్ మండల అధ్యక్షులు పోసానిపల్లి రాజు మాదిగ, మర్కుక్ మండల అధ్యక్షులు మొండి రమేష్ మాదిగ, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు ముంద్రాతి కృష్ణ మాదిగ, ఎమ్మార్పిఎస్ నాయకులు గడ్డం వెంకటేష్ మాదిగ, టిజిడిజెఏసి, విహెచ్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ లో అవకతవకలు

- **ఇందిరమ్మ కమిటీ నిర్లక్ష్యమా అధికారుల పొరపాట**
- **భూమి లేనటువంటి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ రాకపోవడం బాధాకరం**
- **తక్షణమే ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్, జిల్లా కలెక్టర్ చొరవ చెప్పాలి**
- **నిరుపేదలైనటువంటి బాధితుల ఆవేదన**





**నంగునూరు ,జూలై 29 ( సిద్దిపేట పవర్ )**ఇందిరమ్మ కమిటీ నిర్లక్ష్యము అధికారుల పొరపాటు జరిగిందో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన ఎలాంటి భూమి లేనటువంటి అత్యంత నిరుపేదలైనటువంటి చెక్కలక్ష్మి, బసవరాజు సత్తయ్య, లకు అర్హుల జాబితాలో ఇందిరమ్మ ఇల్లు రాకపోవడం బాధాకరం. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టినటువంటి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదల అందక నీరు గారిపోతుంది. ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. నిరుపేదలైనటువంటి బాధితులు చెక్కలక్ష్మి ,బసవరాజ్ సత్తయ్య మాట్లాడుతూ మాకు ఎలాంటి భూమి లేదు , గ్రామ నాయకులు మీకు ఇల్లు వస్తుందని , పాత ఇల్లు చదును చేసుకోవాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు అన్నారు. తీరా అర్హుల జాబితా వచ్చేసరికి ఇందిరమ్మ అర్హుల జాబితాలో మా పేరు లేదు. ఇందిరమ్మ కమిటీ సభ్యులను ప్రశ్నించగా పైన అధికారుల , నాయకుల వల్ల లిస్టులో పేరు మిస్సయిందని అంటు దాటవేస్తున్నారు. కావున జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ ,జిల్లా కలెక్టర్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు చొరవ తీసుకొని సర్వే నిర్వహించి నిరుపేదలైన మాకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ ఇప్పించాలని వేడుకుంటున్నారు.



## గజ్వేల్ లోయూరియా కొరత లేదు

- **ప్రస్తుతం 50 టన్నుల యూరియా స్టాక్ లో ఉన్నది**
- **డీలర్లు రైతులు, అధికారులకు సహకరించాలి**
- **యూరియా కృత్రిమ కొరతను ఎంత మాత్రం సహించం**
- **గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**గజ్వేల్ పరిధిలో ఎలాంటి యూరియా కొరత లేదని, కొందరు పనిగట్టుకొని చేస్తున్న ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పంట రుణమాఫీ, రైతు భరోసా, పండించిన పంటలు, ధాన్యం కొనుగోలు తదితర చేపడుతూ రైతులను ఆర్థికంగా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు. అయితే ఖరీఫ్ సాగును దృష్టిలో పెట్టుకొని సాగుకు సరిపడా ఎరువులను సిద్ధం చేయగా, ప్రతిరోజు 50 టన్నుల యూరియాను రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. అయితే కొందరు డీలర్లు సహకరించడం లేదని తమ దృష్టికి వస్తుందని చెప్పారు. అన్నదాత కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులకు సహకరించి ఎరువుల పంపిణీకి అడ్డంకులు సృష్టించొద్దని సూచించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయించినా, బ్లాక్ మార్కెట్ కు తరలించినా, కాలం చెల్లిన మందులు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా, నిబంధనల ప్రకారం స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయకపోయినా, రైతులకు బిల్లులు ఇవ్వకపోయినా ఊరుకోమని అన్నారు. రైతులు సైతం తమ ఇబ్బందులను అధికారుల దృష్టికి తేవాలని కోరారు. అన్నదాతలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారంలో తమ వంతు భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని తెలిపారు. అయితే కొందరు పనిగట్టుకొని యూరియా పంపిణీపై రాజకీయం చేయడం సిగ్గుచేటని నిలదీశారు. రైతుల పై మీకు నిజమైన గౌరవం ఉంటె తక్షణమే స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డి కృషి చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రవల్లి ఫాంహౌజ్ వద్దకు తామే వెళ్తామని అన్నారు. ఆ పనికిరాని నాయకుడు యూరియా ఎరువుల పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వం అ జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు చిల్లర రాజకీయాలు మానుకోకపోతే రైతులు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నం ఈ సందర్భంగా అధికారులు చేపడుతున్న యూరియా పంపిణీ ప్రక్రియ బాగుందని, దీనిని జీర్ణించుకోలేని కొందరు వ్యాపారులు పన్నుతున్న కుట్రలను బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఏడిఏ బాబు నాయక్, ప్యాక్స్ చైర్మన్ వెంకట్ గౌడ్, మార్కెట్ కమిటీ సెక్రటరీ జాన్ వెస్లీ, ఏ ఓ నాగరాజ్ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, ఉప్పల శ్రీనివాస్ గుప్త, హరినాథ్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, వహీద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## కొండపాక మండలంలో వంటేరు సుడిగాలి పర్యటన

**కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** కొండపాక మండలంలోని రవీంద్ర నగర్, వెలికట్ట, మర్పడగ, తిమ్మారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన పలువురు కార్యకర్తల కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, రైతుబంధు మాజీ అధ్యక్షుడు ర్యాగల్ల దుర్గయ్య లతో కలిసి మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పరామర్శించారు.రవీంద్ర నగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొంద్ర రవీందర్రావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా వారిని పరామర్శించి ధైర్యాన్ని అందించడం జరిగింది. మర్పడగ గ్రామంలో మహమ్మద్ ముస్తఫా ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యలను,కొండూరు బాలకిషన్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చనిపోగా వారి కుటుంబ సభ్యలను పరామర్శించి బారాస పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.అలాగే తిమ్మారెడ్డిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాశిరెడ్డి మహిపాల్ రెడ్డి నిన్న రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో సిద్దిపేట మురళీకృష్ణ హాస్పిటల్ లో పరామర్శించి మంచి వైద్యం అందించి తొందరగా నయం అయ్యే విధంగా చూడాలని డాక్టర్ మురళీకృష్ణ ను కోరారు.కొండపాక మండల జర్నలిస్ట్ సావేలి పురుషోత్తం ను ,వెలికట్ట మాజీ సర్పంచ్ అమ్ముల రమేష్ బాబు సతీమణి అనారోగ్యానికి గురై చికిత్స పొందుతుండగా వెలికట్టలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యాన్ని నింపారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏమల్ల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లికార్జున్, రాముల యాదగిరి, చేల్లపురం కనకయ్య, దున్న సాయిలు, భూపాల్ రెడ్డి, అంబటి భానుచందర్, కోడెల మల్లేశం, పిండి పవన్, సురేష్ ముదిరాజ్, నరసింహారెడ్డి, యాదగిరి, విద్యార్థి విభాగం మండల కన్వీనర్ ఎర్రోళ్ల భాస్కర్, వరుణ్ గౌడ్, చిక్కుడు భాను, గాధగోని రాకేష్, శేఖర్, కోడెల రవి యాదవ్, గిరాయపల్లి యాదగిరి, నరిగొప్పుల లింగం ఉన్నారు



## నాగుల పంచమి సదర్భంగా పెంటం స్వామి ప్రత్యేక పూజలు..

**సిద్దిపేట పవర్:**

ప్రజలకు నాగుల పంచమి సందర్భంగా డా. పెంటం స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.. వివిధ విషపూరిత కీటకాల భారీ నుండి ప్రజల సురక్షితంగా ఉండాలని మంత్రోపదేశం చేసి వృక్షాలకు పూజలు నిర్వహించడం జరిగింది.. ప్రతి ఒక్కరూ కూడా విషపూరిత కీటకాలు కుట్టకుండా ఉండడానికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పర్యావరణ పరిరక్షణకు అందరు కృషి చేయాలని ప్రకృతి సహజ సిద్ధమైన ఆహారం తీసుకోవాలని కల్తీ ఆహారం ను తగ్గించాలని మానవ మనుగడకు ప్రకృతి ఆధారమని దైవ భక్తి కలిగి ఉండాలని కోరారు.

